నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
మంగళవారం ఆగస్టు 06. 2024 www.navatelangana.com

విద్యార్థులకు సామాగ్రి పంపిణీ

నవ తెలంగాణ- హన్వాడ



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు బుద్ధిష్ట్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందించారు.సోమవారం హన్వాడ మండలం తిరుమల గిరిలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు,పెన్సిల్ బాక్స్ పాదరక్షలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బుద్ధుడు చూపించిన మార్గంలో తోటి పేదవారికి సాయం చేయడం ద్వారా ఈ సమాజంలో సమానత్వం వస్తుందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, బాలయ్య, నాగయ్య, గ్రామం మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో అవకతవకలు జరిగాయని రైతుల ఆందోళన



గండీడ్ : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో సిబ్బంది చేతి వాటంతో డబ్బు స్వాహాఅంటున్నారు.రుణమాఫీలో అవకతవకలు జరిగాయని రైతులు సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సిబ్బందిని సుమారుగా రెండు గంటలసేపు ఆఫీ సులో నిర్బంధించి ఆందోళన చేశారు.అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రుణ మాఫీ వచ్చిన మళ్లీ లబ్ధిదారులకు తెలువకుండా ఫోర్జరీ సంతకాలతో రుణాలు తీసుకున్నట్లు సృష్టిం చారన్నారు. ఈ రుణమాఫీ పథకాన్ని వర్తించేటట్లు చేసి లబ్ధి పొందిన సిబ్బందిపై రైతులు ఆగ్రహం చేశారు.సంబంధిత రైతులకు ఫోన్లోకి మెసేజ్ రావడంతో వారందరూ లోన్ మేము ఎప్పుడు తీసుకున్నామని మాకు నో డ్యూ సర్టిఫికెట్లు ఇచ్చారని వారన్నారు.ఇటువంటి అవకతవకలపై ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకుకు సంబంధించిన ఉన్నత అధికారులు పరిశీలన చేసి లోన్ లేకున్నా ఉన్నట్లు సృష్టించి ఫోర్జరీ సంతకాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు రైతులు కోరారు.

నేడు కే.రాంరెడ్డి 6వ సంస్మరణ సభ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి



యూటీఎఫ్ తొలితరం నాయకుడు కే.రాంరెడ్డి. 2013 జులై 19న మన నుంచి దూర మయ్యారు. ఒక చారిత్రిక అవసరంగా ఆవిర్భ వించిన యూటీఎఫ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యమ నిర్మాతల్లో ఒకరు. మహ బూబ్ నగర్ పట్టణంలో నేడు సంస్మరణ సభ నిర్వహి స్తున్నట్లు సీనియర్ ఉపాధ్యాయ నాయకులు ఆర్ రాంరెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో తెలి పారు. యూటీఎఫ్ ఎంచుకున్న అధ్యయనం అధ్యా పనం సమా జిక స్పృహలతో లక్షంగా పనిచేసిన కేఆర్ జీవితాన్ని గుర్తు చేసుకుందామన్నారు. పండిత పరిషత్ ఎయిడెడ్ టీచర్స్ అసోసియేషన్, ప్రయివేటు టీచర్స్, గిల్డ్ టీచర్స్, పీఆర్‌టీయూ, ఎస్టీయూ వంటి సంఘా లతో ఉంటూ ఉపాధ్యాయులందరిని ఒక తాటిపైకి తెచ్చారు. అదేవిధంగా యూటీఎఫ్‌కు నాయకత్వం వహించి జిల్లా ఉద్యమ అభివృద్ధికి సేవలందించిన కేఆర్ చిరస్మరణీయులు.ఏకైక మార్గంగా భావించి యూటీఎఫ్ అధ్యక్ష బాధ్యతలను నిర్వహించి ఉద్యమ స్ఫూర్తితో పనిచేశారు. సభకు ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్మిక సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రజావాణిలో సీఐటీయూ నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు కి పలు సమస్యలపై వినతి పత్రాలు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జి నారాయణలు తెలిపారు. ప్రధానంగా నెలల తరబడి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు తక్షణ వారి అకౌంట్లో వేయాలన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు అమలుపరిచి పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 8న టోకెన్ సమ్మెను చేస్తున్న విషయమై కలెక్టర్‌కు, ఇంచార్జ్ డీపీఓ, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రామ్ రెడ్డి కి అందజేశారు. జిల్లాలో గల పలు పరిశ్రమలు, హోటల్స్ ,షాపింగ్ మాల్స్, ఫైనాన్స్ లు, విద్యా, వైద్య రంగాల్లోనూ పలు వాణిజ్య సంస్థల్లోనూ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ అమలుపరచాలని పిఎఫ్ ఆఫీసరు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి పిఎఫ్ అమలు చేయని సంస్థలపై పెనాల్టీలు విధించాలని, జిల్లాలో ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందించాలని. నిర్లక్ష్యానికి పాల్పడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్మికులకు పరిశ్రమల పరిధిలో విశ్రాంతి గృహాలు ఏర్పాటు చేయాలని ,మహిళా కార్మికులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా విజేత వెంకట్ రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా నూతన అధ్యక్షులుగా వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ని ఎన్ను కున్నారు. సోమవారం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జలజం జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ రెడ్డి , కరుణాకర్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా విజేత వెంకట్ రెడ్డి, కొత్త మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా రామరాజు, లక్ష్మీనారాయణ, గద్వాల్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ మహేందర్ ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా సత్యం, నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా అశోక్ గౌడ్ ,వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ చంద్రశేఖర్ ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించి విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి అందరి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గౌడ్, వినోద్ , రాష్ట్ర బాధ్యులు సదానందం గౌడ్, నిరంజన్, అంజయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళాపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తొలగించాలి



మహబూబ్ నగర్ : షాద్‌నగర్ పోలీస స్టేషన్లో బంగారం దొంగతనం అనుమానంతో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించి, జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కేవీపీఎస్, సీఐటీయూ ,ప్రజా సం ఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు ,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమయ్య మాట్లాడుతూ గణిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేంద్ర అనే వ్యక్తి ఇంట్లో బంగారు దొంగిలించిందనే నెపంతో సునీతని పట్టుకొచ్చి పురుష పోలీసులు చీర విప్పి నిక్కర్ తొడిగి, కర్రలతో కొట్టారన్నారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి తో పాటు నలుగురు పోలీసులు ముందుగా సునీత భర్తను తీసుకొచ్చి, పుట్టి వదిలేసి, ఆమె కుమారుడు జగదీష్‌ను కూడా కొట్టారని తెలిపారు. థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు, బాధిత దళిత మహిళలకు మెరుగైన వైద్యం అందించి, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారి డిమాండ్ చేశారు. అంతేకాకుండా పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, కేవీపీఎస్ నాయకులు, మనోహర్, ప్రసాద్, నందు, పాల్గొన్నారు.

రెండు బీటీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన



బాలానగర్ : బాలానగర్- ఉడిత్యాల రోడ్డు నుంచి మాచారం వెళ్లే తండా వరకు 80 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డును జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి సోమవారం శంకు స్థాపన చేశారు. అనంతరం పెద్ద రేవెల్లి-నామ్య తండా వరకు మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ బీటీ రోడ్లు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. గిరిజన తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. జడ్చర్ల నియోజకవర్గం లోని 200 తాండాల గాను బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్. మాజీ అధ్యక్షుడు ఆది రమణ రెడ్డి,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘరాన మోసాలు

- అధిక వడ్డీ పేరుతో కుచ్చుటోపీ
- చిట్టీల పేరుతో.. కోట్లు వసూలు
- బంగారు, భూమి, తాకట్టు పెట్టి తెచ్చి ఇచ్చిన బాధితులు
- కొల్లగొట్టిన వ్యాపారులు
- సాయిచిట్స్ పేరుతో ఫైనాన్స్‌ను నడిపిన సాయిబాబు, చోటెమియా విడివిడిగా రూ.150 కోట్లు..
- ఆందోళనలో బాధితులు

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో అమాయక ప్రజలను చిట్‌ఫండ్, అధిక వడ్డీ పేర చేసిన ఘరాన మోసాలు జిల్లాలో ఒక్కటొక్కటి బయటకు వస్తున్నాయి. లక్షకు నెలకు రూ. 10 వేలు వడ్డీ ఇస్తామని నమ్మబలికి మోసం చేస్తున్నారు.మరికొందరి చేత చిట్‌ఫండ్ పేరకోట్ల రూపాయలు వసూలు చేశారు. నాగర్‌కర్నూల్, దేశిటికాల, తాడూరు, నాగనూల్, చందుబట్ల,హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి వారి కుటుంబ సభ్యులు పేదల నుంచి సుమారు రూ. 150 కోట్లు వసూలు చేసి ఈ ప్రాంతం వారిని నిలువునా ముంచారు.సాయిచిట్స్ పేరుతో ఫైనాన్స్‌ను నడిపిన సాయిబాబు ఇప్పటికే ఊచలు లెక్కబెడుతుండగా తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన చోటేమియా తప్పించుకుని తిరుగుతున్నాడు. సోమవారం నడిగడ్డ గ్రామానికి చెందిన చోటమియ చేసిన మోసాలపై బాధితులు స్థానిక ఎస్పీని కలవడానికి రాగా అనేక విషయాలు విలుగులోకి వచ్చాయి.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సాయిబాబు తన ఆర్థిక అక్రమ సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. వందలాది మంది పేదలు, రైతుల దగ్గర అధిక వడ్డీ పేరుతో కోట్ల రూపాయలను రాబట్టాడు. ముఖ్యంగా సాయి చిట్స్ పేరుతో చట్టాన్ని కళ్లు కప్పి అక్రమాలకు పాల్పడ్డాడు. 2500 బాదితుల దగ్గర సుమారు రూ. 100 కోట్ల దాక వసూలు చేశాడు. రెండు మూడు నెలల దాక లక్షకు నెలకు రూ. 10 ఇచ్చి ఆతర్వాత చేతులెత్తేశాడు. బాదితులు డబ్బుల గురించి అడిగితే... నాదగ్గర డబ్బులు లేవు. తర్వాత ఇస్తామంటూ చెబుతూ..వచ్చారు. ఏళ్లతరబడి చెబుతున్న మాటలకు విసిగి పోయిన బాధితులు జిల్లా ఎస్పీని ఆశ్రయించారు.ఎస్పీ వివరాలు సేకరించి బాధ్యులైనా సాయిబాబు,అతని కుమారుడు సాయిదీప్, మరో భాగస్వామి అనుపటి శ్రీనివాసులు, ఫైనాన్స్‌లో పనిచేసే వెంకటేష్, హుస్సేన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఇక అదే కోవకు చెందిన మరో కేసు సోమవారం వెలుగులోకి వచ్చింది. తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన చోటెమియ తన కుటుంబ సభ్యులు, ఇతర గ్రామస్తుల దగ్గర వడ్డీ వ్యాపారం, చిట్టీల పేరుతో సుమారు రూ. 25 కోట్లకు పైగానే వసూలు చేశారు. నడిగడ్డ గ్రామానికి చెందిన వారితో పాటు మరో 2500మంది దగ్గర డబ్బులు వసూలు చేశాడు. కొన్ని నెలల పాటు ఎటువంటి అనుమానాలు రాకుండా వసూలు చేసుకున్న తర్వాత అందరి కళ్లు కప్పి నాగర్‌కర్నూల్‌ను పరారయ్యాడు. నడిగడ్డ గ్రామానికి చెందిన చాంద్‌పాష, ఫరీద్ దగ్గర 15 లక్షలు, గోర్ల బాలస్వామి దగ్గర 4 లక్షలు, మహిమూద్ దగ్గర రూ. 84 లక్షలు, మైనద్దీన్ దగ్గర 18 లక్షలు, అలీ దగ్గర 32 లక్షలు వసూలు చేశారు. వీరితో పాటు జిలకా నుండి 18 లక్షలు, సమీర్ నుండి 20, అసన్ నుండి 25, ఖుద్దుస్ నుండి 25, అన్వర్ నుండి 5, ఖలీల్ నుండి రూ. 5 ఇలా సుమారు రూ. 25 కోట్లకు పైగా వసూలు చేశారు. ఇక సుల్తాన్‌బేగం 5, అస్ర 9.50లక్షలు, సవీన దగ్గర జిలకర్ దగ్గర రెండు లక్షలు వసూలు చేశారు.

బంగారు తాకట్టు పెట్టి

అధిక వడ్డీ వస్తే.. ఇంటి అవసరాలతో పాటు సొంతింటికి ఆడపిల్లల పెళ్లీలకు అవసరం వస్తాయని బంగారు తాకట్టు పెట్టి తెచ్చి ఇచ్చారు. మరికొంత మంది అయితే పెళ్లీల కోసం దాచుకున్నవి, ఇంటి నిర్మాణం కోసం కూడ బెట్టుకున్న డబ్బులు పోగొట్టుకున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాదితులపై చర్యలు తీసుకుంటాం.

ఫైనాన్స్‌ల పేర మోసం చేసే వారు ఎంతటి వారికైనా శిక్ష తప్పదు. అమాయ ప్రజలపు మోసం చేయడం సరికాదు.ముఖ్యంగా ఫైనాన్స్‌లు అధిక వడ్డీల పేర పేదలు, బలహీనులను మోసం చేయడం నేరం. మోసాలకు పాల్పడుతున్న వారిని కటకటాలలో పెట్టడం ఖాయం.

కనకయ్య, సిఐ నాగర్‌కర్నూల్ జిల్లా



భూమి కుదువ బెట్టి ఇచ్చాను. భూమి కుదువ బెట్టి ఇచ్చాను.

మేము రెక్కల కష్టం చేసుకొని బతికే వాళ్లం. మాకు మా తాత గారి నుండి వచ్చిన సాగు భూమిని అమ్మి రూ. 85 లక్షలు ఇచ్చాను. రెండు నెలలు మిత్తి ఇచ్చి ఆతర్వాత మోహం చాటేశారు. మా డబ్బులు మాకు ఇపిస్తే... అదే పదివేలు సారు...

మహిమూద్, నడిగడ్డ, తెలకపల్లి మండలం

డబ్బులు ఇవ్వకపోతే మా బతుకులు ఆగమే

మేము వ్యవసాయం చేసుకొని బతికేవాళ్లం. మాదగ్గర ఉన్న బంగారం కుదవ బెట్టి 32 లక్షలు ఇచ్చాను. మా ఆడ పిల్లల పెళ్లీలకు సైతం తులం బంగారం లేదు. ఏలాగైనా అధికారులు మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

అలీ రైతు ,నడిగడ్డ, తెలకపల్లి మండలం.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



మహబూబ్‌నగర్‌లో..

- స్వచ్ఛదనం- పచ్చదనం పక్కాగా చేపట్టాలి
- రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్



హన్వాడలో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పచ్చదనం,వాతావరణ సమతుల్యానికై మొక్క లను నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామ చంద్రన్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి హన్వాడ, మహబూబ్ నగర్ రూరల్ మండలం కోట కద్ర గ్రామం లో పాల్గొన్నారు. హన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో,మహబూబ్ నగర్ మండలం కోట కద్ర గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛ దనం,పచ్చదనం కార్యక్రమాలు గ్రామాలు,పట్టణాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు పరిశుభ్రత గా ఉంచు కోవాలని,గ్రామం లో చెత్త,డ్రైన్ లలో మురుగు నీరు నిలవ ఉండకుండా, పిచ్చి మొక్కలు,పొదలు క్లీన్ చేసుకోవాలని అన్నారు సమావేశం లో స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగవ్ వాడి,ఆశా లతో కార్యక్రమం గురించి వారు ఏయే కార్యక్ర మాలు నిర్వహించ నున్నారు అడిగి తెలుసు కున్నారు.గ్రామం లో శిధిల స్థితి లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లా డుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని, పచ్చదనం లేకుంటే వర్షాలు రావని, వాతా వరణ సమతుల్యత ఉండదని కలెక్టర్ అన్నారు. అందువల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు .ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛ దనం,-పచ్చదనం" 5 రోజుల కార్యక్ర మాలలో పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను తొలగించడం, పరిస రాలన్నింటిని శుభ్రంగా ఉంచు కోవాలని పిలుపు నిచ్చారు. పచ్చ దనాన్ని పెంపొం దించు కొనేందుకు వర్షాలు సమృద్ధిగా కురి సేందుకు, వాతావరణ సమస్యల కోసం మొక్కలను నాటి సంరక్షించాలని ,ప్రతి ఇంట్లో పంపిణీ చేసిన మొక్క లు నాటాలని అన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డి ఓ నర్సింహులు, మండల,అధికారులు,ప్రతినిదులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 9 వరకు మహిళా స్వయం సహా యక సంఘాలు,యువత,గ్రామ పెద్దలను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లో స్టేడియం గ్రౌండ్ నుండి స్వచ్ఛ దనం - పచ్చ దనం ర్యాలీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా గుండా స్టేడియం గ్రౌండ్ వద్దకు చేరుకున్నది. ప్రభుత్వ బాలికల జూనియర్ కాళాశాల ఆవరణ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు.అనంతరం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరిం చేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.ప్రజలందరూ ఈ ఐదు రోజుల కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ , మెప్మా స్వయంసహాయక మహిళా సంఘ సభ్యులు, అంగన్ వాడి,ఆశా,మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పేర్కొన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛ దనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో చుట్టుపక్కల మురుగునీరు చెట్లు పిచ్చి మొక్కలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో ఈగలు దోమలు ఎక్కువై రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామ చంద్రన్ మాట్లాడుతూ ఐదు రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ సైలేంద్ర ప్రతాప్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నర్సింలు, జిల్లా పరిషత్ సీఈవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ కిష్ట నాయక్ ,ఎంపీడీవో యశోదమ్మ, ఈవోఆర్‌డి వెంకట్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శిదీప్తి, మహిళలు పాల్గొన్నారు.

రాజాపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మొక్కలు నాటారు.కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను పరిశీలించారు.అనంతరం పాఠశాల ఆవరణలో పలువురు అధికారులతో కలిసి మొక్కలు నాటిన అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఈ కార్యక్ర మంలో మండల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలం పరిధిలోని కారం తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రారం భించిన పచ్చదనం స్వచ్ఛ ధనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐసిఐసిఐ కోఆర్డినేటర్ రవికుమార్ ఆధ్వర్యంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, స్వచ్ఛదనం పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి,అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



రాజాపూర్‌లో..



విద్యా, ఉపాధి రంగాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం : పీడీఎస్‌యూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

సమాజంలో క్రియాశీలకంగా ఉన్న విద్యా , ఉపాధి, వైద్య రంగాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమిస్తామని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దంటి రామకృష్ణ హెచ్చరించారు. సోమ వారం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టీటీడీ కళ్యాణ మండపం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేసీఆర్‌ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేడు అదే పోకడలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యా, ఉపాధి ,వైద్య రంగాలను విస్మరించి బడ్జెట్ ను ప్రవేశపెట్టి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం బోజనాలు ఏర్పాటు చెయ్యాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని తదితర అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఎక్కడి కక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం, సహాయకార్యదర్శి సంజీవ్, కోశాధికారి శివ కుమార్, జిల్లా నాయకులు శ్రీలత, అఖిల, కృపాకర్, శివకుమార్, సాయి లతో పాటు తది తరులు పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటయ్య



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో భూమి లేని నిరుపేద కూలీలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ టీవీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటయ్య సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న చేశారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల కేంద్రంలో 18 సర్వే నెంబరు 3174 ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమిలో 2174 రిజర్వారేస్తూ ఉండగా 34 ఎకరాలు అసైన్ పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు.అందులో 336 ఎకరాలు ప్రెస్సింగ్ యూనిట్ ఇచ్చారన్నారు. 280 మంది పట్టాలు లేకుండా అనుభవంలో ఉన్నారని అన్నారు. మిగులు భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు .అనంతరం వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ మహిళా జిల్లా కార్యదర్శి స్వాతి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జంబులయ్య, గద్వాల రంగారెడ్డి వికారాబాద్ జిల్లాల ఎమార్పీఎస్ నాయకులు నర్సింలు, శ్రీనివాసులు, , గ్రామస్తులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టంలో సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ కన్వీనర్ తఖి హుస్సేన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేయాలను కోవడం సరికాదని మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ కన్వీనర్ తఖీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వక్ఫ్‌బోర్డు చట్టంలో అధికారాలను హరిస్తూ, వక్ఫ్ ఆస్తులపై నియంత్రణ సాధించాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండా ప్రకారం నడుచు కుంటున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష సెక్యులర్ పార్టీలు, ఇండియా కూటమి ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఏ మార్గాన్ని అనుసరిస్తుందో చూడాలన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఎన్డీఏ మిత్రపక్షాలు టీడీపీ, జనతాదళ్ ఓటు వేయాలని కోరారు. రాజ్య సభలో ఎన్డీఏకు మెజార్టీ లేకపోవడం వల్ల ఈ బిల్లును నిలిపి వేయ వచ్చని అన్నారు.రాజ్యసభలో టిడిపి,జనతాదళ్ ,వైఎస్సార్సీపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని, లేకుంటే ముస్లిం ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.సమావేశంలో మిల్లీమహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాష, కోకన్వీనర్లు మిర్జా ఖుద్దూస్ బేగ్, హాఫిజ్ఇద్రీస్,అబ్దుల్లా సున్నీ, మొయిజ్ పాల్గొన్నారు.

గోనెల రమేష్‌ను పరామర్శ

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రం లోని గత వారం రోజుల క్రితం రాజ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ గోనెల లింగయ్య మృతి చెందారు. సోమవారం గోనెల రమేష్ ఇంటికి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి... మనోధైర్యాన్ని ఇచ్చారు.

కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-అమరచింత

కేరళ వరద బాధితుల కోసం సోమవారం సీపీఐ(ఎం) నాయకులు అమరచింతలో విరాళాలను సేకరిం చారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని వరద బాధితులను ఆదుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా వరద బాధితులకు ఆర్థిక సహాయం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో వరద బాధితులకు విపత్తు సహాయ నిధిని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఆర్.ఎస్ రమేష్, బి.వెంకటేష్, ఎస్.అజయ్, బుచ్చన్న, విష్ణు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట కార్మికులకు సూచించార. అనంతరం పాఠశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మణికంఠ, కార్యదర్శిగా జస్వంత్, ఉపా ధ్యక్షులుగా అర్జున్, ఉమాశంకర్, అమర్, సహాయ కార్యదర్శిగా భాస్కర్, మహేష్, రాఘవేంద్ర, కమిటీ సభ్యులుగా రాము, నిఖిల్, రాకేష్, సాయి, గౌతమ్, తరుణ్, శివకుమార్, రాఘవేంద్రను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి, అశోక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

కాలువల మరమ్మతు త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి జూపల్లిజూపల్లి కృష్ణారావు
- కేఎల్ఐ, భీమా కాలువల పరిశీలన

నవతెలంగాణ-పాన్‌గల్

సాగునీటి కాలువల మరమ్మతు పనులు త్వరాగా పూర్తి చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ అధికారులకు సూచించారుల. సోమవారం ఆయన మండలంలోని కదిరిపోడు, శాఖాపూర్, పాన్గల్, మాందాపురం తదితర గ్రామాల్లోని భీమా, కేఎల్ఐ కాలువలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆ రెండు కాలువల పెండింగ్ పనులపై సంబంధిత అధికారులను చర్చించారు. వారం రోజులు పెండింగ్ పనులపై నివేదిక పంపాలని అధికారులు సూచించారు అనంతరం మాట్లాడుతూ కాలువల మరమ్మతు పూర్తి చేసి సీజన్లో రైతుల పంటలకు నీరు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు పూర్తిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పరుదల శాఖ అధికారులు, మాజీ జెడ్పిటిసి రవి, ఎంపీపీ వెంకటేష్ నాయుడు, కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారంలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ ఎం.నగేష్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారామవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి ఫిర్యాదులు తెస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయంనం చేసి అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దని పరిష్కరించలేనివి ఉంటే ఆ విషయాన్ని సదరు ఫిర్యాదుదారుడికి లేఖ ద్వారా తెలపాలని సూచించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యమం అనంతరం ఆయన మాట్లాడుతూ మనం చేసే రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఏదైనా సమస్యను తక్కువ ఖర్చుతో, కొత్త విధానంతో రూపొందించే వాటిని గుర్తించి ఆవిష్కర్తలను ప్రభుత్వం ప్రోత్సహించి వారికి ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇంటింటా ఎన్నోవెటర్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ రంగంలో లేదా మరే ఇతర రంగంలోని సమస్యను సులువుగా పరిష్కరించేందుకు పరికరాలను తాయారు చేసే విద్యార్థులు, యువకులను గుర్తించి ఇంటింటా ఇన్నోవేటర్ వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు. నమోదు చేయడానికి వాట్సాప్ నెంబర్ 9100 678543లో ఆవిష్కర్త పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఆవిష్కరించిన అంశం క్లుప్తంగా రాసి ఈ నెల 10 వతేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన ఆవిష్కరణలను ఆగస్టు 15 వతేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

ప్రజావాణికి 9 ఫిర్యాదులు: ఏఎస్పీ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ రామదాసు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 9 ఫిర్యాదులు వచ్చినట్లు అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు.

హోటల్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు

- యజమానికి రూ.2 వేల జరిమానా



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి పట్టణంలోని కమాన్ ఏరియాలోగల ఉమ్మాజీ హోటల్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది హోటల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సమోసా, పకోడీ, కార బూందీ కుళ్లి దుర్వాసన వెదజల్లుతునట్లు గుర్తించి వాటిని పాబోశారు. ఈ సందర్భంగా యజమానికి రూ.2వేల జరిమానా విధించారు. ఈ సంద ర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ మొదటి సారి జరిమానా విధించామని ఇలాగే కుళ్లిన ఆహార పదార్థులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హోటల్ యజమానిని హెచ్చరించారు.

పుట్టినరోజు మొక్కలు నాటాలి

నవతెలంగాణ- పెబ్బేరు

ప్రతి విద్యార్థి పుట్టినరోజున మొక్కలు నాటాలని మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పలుసా శంకర్ గౌడ్ సూచించారు. సోమవారం విద్యార్థులు పవన్, విజయ్, లతీఫ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి పుట్టినరోజు తప్పనిసరిగా పాఠశాలలో లేదా ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ సంచులు కాకుండా గుడ్డ సంచులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, మైనోద్దీన్, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో
ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ర్యాలీ ప్రారంభం
- పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో శ్రమదానం



వనపర్తిలో ర్యాలీని ప్రారంభిస్తున్న చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో ఆయన కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకుంది. అనంతరం మైదానంలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించు కుందమని పిలుపు నిచ్చారు. 33 శాతంగా ఉండాల్సిన అటవీ సంపద మన ప్రాంతంలో గణనీయంగా తగ్గిపోవడంతో సరైన వర్షాలు పడటం లేదన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో స్వచ్ఛదనంతో పాటు విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచేందుకు 5 రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు.

కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ 5 రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొం దించిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇళ్లలో, పరిసరాలు పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటి జిల్లాలో వృక్ష సంపద పెంచాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, యం నగేష్, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమాలొద్దీన్‌పూర్‌లో..

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సోమవారం ఖిల్లాఘనపూర్ మండలం కమాలొద్దీన్ పూర్‌ను గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ మొక్కలు నాటి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు మొక్కలను విరివిగా నాటాలని పంచాయతీ అధికారులు, సిబ్బందికి సూచించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే రోగాలకు దూరంగా ఉంటారని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పురపాలక కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి సుభాష్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రంథాలయం ఆవరణ శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో, కౌన్సిలర్లు, ఎంపీఓ, ప్రత్యేకాధికారులు, మేనేజర్, వార్డు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పురపాలక సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తోమాలపల్లి గ్రామంలో స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ, పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి చెత్తను శుభ్రం చేసి గ్రామ వీధుల్లో తిరుగుతూ గ్రామస్తు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, మాజీ వార్డు సభ్యుడు రంగన్న యాదవ్, అశోక్, శ్రీనివాసులు, బక్కన్న, విష్ణు యాదవ్, అంగన్‌వాడీ టీచర్ విమల, గ్రామ పంచా యతీ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నోటుబుక్కులు పంపిణీ

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తోమాలపల్లె ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు విద్యార్థులకు నోటుబుక్కులు పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకోలు తదితర గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై అధికారులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి సంరక్షిం చాలని ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవని వివరించారు. కార్యక్రమంలో మహిళా సంఘం ఏపీఎం కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, విక్రమ్ గౌడ్, రవి, మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు శారద, తార, హంస, జిలేఖ, భాగ్యరాణి, శయాది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరులో మున్సిపల్ ఆధ్వర్యంలో కొత్త మున్సిపల్ కార్యాలయం నుంచి పాతమున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత కార్యాలయం పరిసరాలను పరిశుభ్రం చేసి బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, తబ్బుం మోసిన్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేవరపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తులసిరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత: మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం, మహిళ సంఘ కార్యాలయం, ప్రభుత్వ పాఠశా లల వరకు కొసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి మొక్కలను పంచు తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. రమేష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జిఎస్. గోపి, కౌన్సిలర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం



మదనాపురంలో ర్యాలీ..



ఆత్మకూరులో..



అమరచింతలో..

హాస్టల్లో సమస్యలను పరిష్కరించాలంటూ కేవీపీఎస్ ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కేవీపీఎస్ నాయకులు, విద్యార్థులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం వనపర్తి జిల్లా కేం ద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట కేవీపీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, ఉపాధ్యక్షులు ఎం.వెంకట్ రాములు మాట్లాడుతూ వారం రోజుల నుంచి వనపర్తి జిల్లాలోని 14 మండలాలలో గల సంక్షేమ హాస్టలను సందర్శించి విద్యార్థుల సమస్యలు, హాస్టల్ స్థితిగతులు, అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై సర్వే నిర్వహించా మన్నారు. ఏహాస్టల్ చూసినా అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసు లు, దుప్పట్లు, బెడ్లు ఇవ్వలేదన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు, టాయిలెట్స్ లేవని విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు, క్రీడా మైదానాలు, సొంత భవనాలు, లేవన్నారు. హాస్టల్లపై జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, రెండు నెలల నుంచి విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వలేదని రోజు వారిగా పిల్లలకు అవసరమయ్యే వస్తువులు కొనలేక ప్రభుత్వ సహకారం లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ రంగానికి బడ్జెట్ పెంచి హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. హాస్టల్లో కిటికీలు, తలుపులు , కరెంటు బల్బుల, స్విచ్ లు సరిగ్గా లేవని, దోమల బెడద అధికంగా ఉందని మౌలిక వసతులు సక్రమం గా లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వారు అన్నారు. హాస్టల్లో వర్కర్లుగా పనిచేస్తున్న వారికి పెండింగ్ జీతాలు రెగ్యులర్గా ఇవ్వాలని విద్యార్థులకు 15 రోజులకు ఒకసారి హెల్త్ చెకప్‌లు చేయడానికి డాక్టర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకు లు గంధం గుట్టన్న, బీసన్న, శరత్, రాజేష్, డి.చంద్ర శేఖర్, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యాదర్శులు సాయిలీల, లక్ష్మీ

నవతెలంగాణ- వనపర్తి

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వనపర్తి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రం శ్రీనిక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఐద్వా జిల్లా మూడో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా గద్వాల సాయిలీల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు లక్ష్మి, కోశాధికారిగా కవిత, ఉపాధ్యక్షులుగా ఉమా, శాంతమ్మ, సహాయ కార్యదర్శిలుగా రేణుక, సువర్ణతో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్యం బెల్ట్ షాపులను నియంత్రించాలని, పోర్న్ సైట్లు తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి మహిళకు రూ.2500 వెంటనే జమ చేయాలని, 500కే సిలిండర్ ఇవ్వాలని, సామాజిక పింఛన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో మహిళల హక్కుల సాధన, ప్రభుత్వ హామీల అమలు కోసం ఉద్యమిస్తామన్నారు.

రాష్ట్రానికి రూ.17వేల కోట్ల పెట్టుబడులు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రానికి అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణ వాదులు, ఎన్నారైఖఱ ఇన్వెస్టర్స్‌తో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రుల బృందం కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు రాష్ట్రానికి రూ.17 వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధితోపాటు అప్పులు కూడా ఎక్కువగానే ఉన్నాయన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల బృందం యూఎస్ఏ వెళ్లిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు 11 లక్షల మంది రైతులకు ఒక లక్ష లోపు రుణాలు, ఆరు లక్షల మంది రైతులకు లక్షన్నర లోపు రుణాలను మాఫీ చేసిందన్నారు. ఈ నెల15 నుంచి 2 లక్షల లోపు రుణాలున్న రైతులందరికీ మాఫీ చేయ బోతున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం నుంచి ఆర్హులకు ఇందరమ్మ పథకంలో ప్లాటు, ఇండ్లు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్లు కార్డులు ఇవ్వలేదని, ప్రజల ఆకాంక్ష మేరకు కొత్త రేషన్ కార్డులను అలాగే రాజు ఆరోగ్యశ్రీ బీమా కార్డులను వేరువేరుగా అం దజేయనున్నట్లు చిన్నారెడ్డి చెప్పారు. లబ్ధిదారులైన అందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇప్పటికే కొంతమేర అమలు చేస్తున్నామని దాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నామని తెలిపారు. ధరణి పోర్టల్‌లో సమస్యలు అధికంగా ఉన్నాయని త్వరలోనే దాన్ని అధిగమించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు ఖాళీలు ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను దశలవారీగా పూర్తి చేస్తామని, రిటైర్ అయ్యే ఉద్యోగస్తుల స్థానాల్లో రిక్రూట్మెంట్లు ఉంటాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగ యువత ఉందని, ఉద్యో గాల కల్పన తర్వాత ఇంకా లక్షలమంది నిరుద్యోగులు మిగిలిపోతారని, వారందరికీ నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనూ ఐదు రూపాయల భోజనం క్యాంటీన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు స్వల్పకాలిక వరి వంగడాలను వేసుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అసెంబ్లీలో సీఎం ప్రకటించిన విధంగా రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా లు చిన్న చిన్న ప్రాంతాలకు జోన్లకు నష్టం తీవ్రంగా ఉందని, దీన్ని గుర్తించి రాష్ట్రపతితో మాట్లాడి సవరణ చేయిస్తానని ముఖ్యమంత్రి చెప్పారని చిన్నారెడ్డి తెలిపారు.

మెప్మా లీడర్లను మార్చండి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేర్‌లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మెప్మా లీడర్లను మార్చాలని పెబ్బేరు గ్రామ ఐక్య సంఘాల సభ్యులు అక్కమ్మ తదితరులు ప్రజావాణిలో వినతి పత్రం అదజేసినట్లు తెలిపారు. మెప్మాలో టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్లు ఏడు సంవత్సరాలుగా కొనసాగుతున్నారని వీరి స్థానంలో కొత్తవారిని నియమించాలన్నారు. అలాగే ఏరియా లెవెల్ ఫెడరేషన్ 8 సంఘాల్లో ఉన్న లీడర్లను కూడా మార్చాలని కోరారు. పెబ్బేరు టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రాధా గత ప్రభుత్వ నాయకులకు అనుకూలంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమెను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని ఫిర్యాదులు పేర్కొన్నట్లు అక్కమ్మ తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో మహిళా సంఘాల సభ్యులు సుజాత, అలివేల, జములమ్మ, బుచ్చమ్మ మాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసిలో జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పి.ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరవు తారన్నారు. వనపర్తి జిల్లాలో అన్ని చేనేత,ఉన్ని, సిల్క్, సహ కార సంఘాల అధ్యక్షులకు, మాస్టర్ వీవర్లకు మరియు చేనేత కార్మికులకు వారసత్వ సంపద కాపాడుట, చేనేత కార్మికులకు అండగా నిలుపుటకు చేనేత వస్త్రములను విరివిగా కొని వాడాలని తదితర అంశాలపై అతిథులు వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. చేనేత వస్త్రములు చర్మానికి రక్షణగా ఉండి హుందాతనమును పెంచుతుందని ఆమె తెలిపారు. ఆరోజు చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులకు, చేనేత రంగంలో ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన చేనేత కార్మికులకు సన్మానం, వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటో లను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చేనేత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మమ్మ తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తిప్పడంపల్లి ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆత్మకూరు సూపర్వైజర్ శ్రీలత, ఆరోగ్య సూపర్వైజర్ సురేందర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు శార, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు, సత్యమ్మ గ్రామపంచాయతీ కార్యదర్శి దాసు, గ్రామ బాలింతలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన మధు, ఎనిమిదో వార్డుకు చెందిన దాసరి పులి జంగమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తేగా అయన సంతాపం ప్రకటించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల ఇచ్చారు. సోమవారం స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్, ఎస్సీ సెల్ నాయకుడు సిద్ది అశోక్, నాయకులు రాజు, గణేష్, బొజ్జలమ్మ, భారతి, శివసాయి, జాంగీర్, దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఆగస్టు 06, 2024 | www.navatelangana.com

ప్రజావాణికి 72 ఫిర్యాదులు



నవతెలంగాణ- కందనూలు /నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కార్తీక్ కుమార్, జాకీర్ అలీ లు స్వీకరించారు. సోమ వారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాలను 10 మంది ఫిర్యాదులు హాజరయ్యారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను, సంబంధిత పోలీస్ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

అచ్చంపేటను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

నవతెలంగాణ- వంగూరు

అచ్చంపేట ను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి తెలిపారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి 300 కోట్ల తో అభివృద్ధి పనులు చేయుటకు శ్రీకారం చుట్టామని అన్నారు. అందులో భాగంగానే వంగూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రత్యేకంగా వంగూరు మండలానికి 183 కోట్లు మంజూరు కావడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వంగూరు మండలంలో ఒక మోడల్ స్కూలు, ఉల్పర గ్రామంలో 37 కోట్ల వ్యయంతో బ్రిడ్జి, రంగాపూర్ గ్రామంలో 3 కోట్ల అండర్ డ్రైనేజీ, కల్వకుర్తి అచ్చంపేట మధ్యలో మెడికల్ కాలేజీ లేక ఇంజనీరింగ్ పాలిటెక్నికల్ కళాశాల ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మరియు నాలుగు దారుల రోడ్లు సెంటర్ లైటింగ్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పండితరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేవీయస్ రెడ్డి పాండురంగారెడ్డి రమేష్ గౌడు విష్ణువర్ధన్ రెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి క్యామ మల్లయ్య రాజశేఖర్ రెడ్డి సలేశ్వరం శివశంకర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలు తెరవకుండానే నిధులు స్వాహా

నవ తెలంగాణ- కందనూలు

గత బీఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు(బెస్ట్ స్కీం)ద్వారా నాగర్ కర్నూల్ పట్టణంలో మంజూరైన ఋణాలలో కొంతమంది లబ్ధిదారుల నిధులు దుర్వినియోగమయ్యాయని సోమవారం ప్రజావాణిలో సామాజిక కార్యకర్త వి.రాజశేఖర్ శర్మ ఫిర్యాదు చేశారు. బీద బ్రాహ్మణులకు స్వయం ఉపాధిని కల్పించే విధంగా వ్యాపార,పారిశ్రామిక రంగాలలో రాణించేలా ఆర్థిక చేయూత నిచ్చే పథకం స్కీం లో అక్రమాలు జరిగాయన్నారు. కొంతమంది ధనిక బ్రాహ్మణులు సంక్షేమ పరిషత్తు బెస్ట్ స్కీం ద్వారా లక్షల రూపాయలలోన్ డబ్బులు తెచ్చుకొని వ్యాపార దుకాణాలు తెరవకుండానే ప్రభుత్వాన్ని మోసం చేశారని తెలిపారు. గతంలో ఇట్టి అక్రమాలపై బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు బోర్డు సభ్యులు జోష్ గోపాల్ శర్మ కి ముఖాముఖిగా ఫిర్యాదు చేయగా వెంటనే బోగస్ ఎంక్వయిరీ నిర్వహించి ఇంతవరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు.బీద బ్రాహ్మణుల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ పరిషత్తు డబ్బులు చాలా వరకు ధనవంతుల బ్రాహ్మణుల జేబుల్లోకి వెళ్ళాయని, స్వాహా చేసిన వారిపై విచారణ నిర్వహించి చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటూ వారి నుండి ఋణాలు రికవరీ చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

బోడబండ గ్రామం సున్నపుతండకు చెందిన రమణ భార్య దేవులి నిన్న ఆరోగ్యం బాగోలేక హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చనిపోయారు. .విషయం తెలుసుకున్న మన కొల్లాపూర్‌మాజీ జడ్పీటీసీ హన్మంతు నాయక్ అక్కడికి వెళ్లి రమణ కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన ఖర్చులకు ఐదు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

బిజినేపల్లి :మండలంలోని లుర్దు నగర్ తండా కు చెందిన దాసు నాయక్ గుండెపోటుతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రైతు మండల సమితి మాజీ అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి తండాకు వెళ్లి వారిని పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ బాలస్వామి దాసరాజు సాయి వెళ్లారు. వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే..పరామర్శ

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్ర పరిధిలోని జంగిలి మొగులమ్మ కుటుంబ సభ్యులను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సోమవారం పరామర్శించారు. జంగిలి మొగులమ్మ ఇటీవల మృతి చెందారు. మొగులమ్మ కుటుంబ సభ్యులను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మొగులమ్మ కొడుకు జంగిలి ప్రసాద్ కు రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మధుసూదన్ రెడ్డి , అశోక్, ఆనంద్ , హనుమంతు , శేఖర్ , శ్రీను , లక్ష్మణ్ , రవి తదితరున్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్‌కు సిఎన్ఆర్ పాఠశాల విద్యార్థి ఎంపిక .

నవతెలంగాణ కందనూలు

నూతనంగా వెలువడిన తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ ఫలితాలలో నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సి. యస్. ఆర్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని జి.తేజస్విని/.స్వామి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటకు ఎంపిక అయ్యారు. విద్యార్థినికి ప్రధానోపాధ్యాయురాలు,.కవిత , ఫౌండర్ భాస్కర్ రావు చంద్రకళ , పాఠశాల యాజమాన్యం ఫసీయోద్దీన్, వెంకటేశ్వరరావు పిఈటి లు నరేష్ గోపీనాథ్, పాఠశాలఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

స్వచ్ఛతనం పచ్చదనం ఆకస్మిక పర్యటన

నవతెలంగాణ బిజినేపల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని మొక్కలు నాటారు.కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ సీతారాం పాల్గొని ఆ తర్వాత జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ బాలికలు లో కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి సమావేశం లో , విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీ .కతలప్ప,తహసీల్దార్ శ్రీరాములు మండల స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి మహేష్,ఏపీవో మల్లికార్జున్, రజిత, అంగన్వాడి టీచర్లు ఆరోగ్యశాఖ ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయిరాలు నివేదిక పాల్గొన్నారు.

పెంట్లవెల్లి కేజీబీవీ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం: కలెక్టర్



నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి దాదాపుగా 20 మందికి పైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆదివారం రాత్రి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమ వారం సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇందులో భాగంగా వారు కస్తూర్బా పాఠశాలలోని భోజనాలను , ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను వారు వంట సిబ్బందిని ఎస్ ఓను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అ వంట సామాగ్రిని మరియు బియ్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కస్తూర్బా ఎస్ఓపై మరియు అక్కడున్నటువంటి సిబ్బందిపై ఖచ్చితంగా చర్యలు చేపడతామని ఫుడ్ పాయిజనింగ్ కు గల కారణం అయినటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీఈవో గోవింద రాజులు డిఎంహెచ్ ఓ రాజ్యలక్ష్మి, ఆర్డీవో నాగరాజు సంబంధిత శాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ నీ సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

పెంట్లవెల్లి కస్తూర్బా పాఠశాల ఎస్ఓనీ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం .తారా సింగ్ నాయక్ అన్నారు. కొల్లాపూర్ ప్రభుత్వ హాస్పిటల్లో విద్యార్థులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారు వైద్యులను కోరారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం ఒకేసారి 35 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కి కారణమైన ఎస్ఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వీటికి కారణం హాస్టల్ ఎస్ ఓ నిర్లక్ష్మమేననీ ఆయన మండిపడ్డారు. అలాగే సంబంధిత హాస్టల్ ఎస్ ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ డివిజన్ నాయకులు మంజు, ప్రకాష్ కార్తీక్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

- స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి
- సోమశిలలో మొక్కలు నాటిన మంత్రి



కొల్లాపూర్ రూరల్‌లో..

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్ / కొల్లాపూర్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి జూపల్లి కోరారు. ఆధ్యాత్మిక క్షేత్రం సోమేశ్వరాలయాన్ని పర్యాటక హబ్ తీర్చిదిద్దుతున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ దనం- పచ్ఛదనం ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిల గ్రామంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలని మంత్రి జూపల్లి కోరారు. మొక్కలు పచ్ఛదనంతో పాటు వ్యాధుల నుంచి కాపాడుతాయని, తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామ, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాల యాలు, కూడళ్లు, రోడ్లను శుభ్రం చేయడం, మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించడం, ఇళ్లలోని చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు పంపడం వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అదేవిధంగా కృష్ణ నది తీరాన శాస్త్రోక్తంగా కృష్ణమ్మకు మంత్రి జూపల్లి ప్రత్యేక పూజలు చేసి హారతినిచ్చారు. అంతకు ముందు సోమేశ్వర స్వామివారిని మంత్రి జూపల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సోమశిల వద్ద పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలు, చేపట్టాల్సిన పనులు, అంచనాలు, ప్రణాళికలరూపకల్పనపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్ బదావత్, అధికారులు పాల్గొన్నారు.

వంగూరు : మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సీఎం సోదరుడు కృష్ణారెడ్డి అన్నారు. వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ టార్గెట్ తీసుకొని మొక్కలను నాటాలన్నారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి అచ్చంపేట అసెంబ్లీ యూత్ పార్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య శంకర్ యాదవ్ హరీష్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి రమేష్ గౌడ్ భాస్కర్ రెడ్డి వెంకట్ నారి వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం ,- పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి నాగర్ కర్నూల్ పట్టణంతోపాటు బిజినపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు

కోడేరు :మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మొక్కలు నాటినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంగన్వాడి టీచర్లు స్థానికులు పాల్గొన్నారు.

తెలకపల్లి : పరిసరాల పరిశుభ్రత అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సోమవారం మండలంలోని గ్రామాలలో ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి గ్రామాల ప్రవీదుల గుండా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్ర మాలపై ర్యాలీలు, అవగాహన సమావేశాలు, మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత వంటి వాటిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య,పంచాయతీ అధికారులు ఉపాధి అధికారులు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతకు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పెంట్ల వెల్లిలో నిర్వహించారు. అనంతరం పెంట్లవెల్లి ఎంపీడీవో దేవేందర్ కార్యాలయ సిబ్బంది మొక్కలు నాటి మండల ప్రజలకు పచ్చదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రెహమాన్ ,గ్రామపంచాయతీ కార్యద ర్శులు ఆశా వర్కర్లు మహిళా మండల సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : గ్రామాల్లో పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉప్పునుంతల మండల పరిధిలోని కంసానిపల్లి గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ,సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, ఆర్డిఓ మాధవి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేందర్, ఎంపీడీవో మోహన్ లాల్, కార్యకర్తలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత మరియు పచ్చదనాన్ని నిర్ధారించడం ద్వారా జిల్లాలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆగస్టు 5 నుండి 9, 2024 వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయడానికి, మొక్కల పెంపకాన్ని గృహ స్థాయిలో మరియు సమాజ స్థాయిలో చేపట్టాలనీ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విజయ వంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి. ఎం. ఎచ్. ఓ. డా వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డా.తరాసింగ్, బీమా నాయక్, డా. ప్రదీప్ తదితరుల పాల్గొన్నారు.

కల్వకుర్తి: కల్వకుర్తి మండలం లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని జిల్లెల్ల గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కుమ్మరి నితిన్ అనే వ్యక్తికి దాదాపు మూడు లక్షల 50 వేల తో ఆటోను పంపిణీ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు 100 మంది బాధితులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని స్పెషల్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి అన్నారు. నేటి నుండి ప్రారంభమైన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల చేత పాఠశాల ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థుల చేత ర్యాలీని , మానవహారాన్ని చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేందర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సిఆర్పి రమేష్ రెడ్డి ఏపీవో మంజుల వికలాంగుల సమైక్య జిల్లా అధ్యక్షులు ఆకార నాగరాజు, పాల్గొన్నారు.

వెల్దండ: పచ్చదనం స్వచ్ఛతను కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు ప్రజల కృషి చేయాలని మండల పరిషత్ అధికారి సతపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని బర్కత్ పల్లి , రాగాయి పెళ్లి తోపాటు ఆయా గ్రామాలలో పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమం నిర్వహించారు.

దళిత మహిళ పై దాడి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య : కేవీపీఎస్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

షాద్ నగర్ పట్టణానికి చెందిన దళిత మహిళ సునీత పై దొంగతనం కేసులో పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు అన్నారు. దళితమైనపై జరిగిన దాడిని నిరసిస్తూ కల్వకుర్తి పట్టణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనం కేసులో దళిత మహిళలను అరెస్టు చేసి చిత్రహింసలు చేయడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమని అనే ప్రశ్నించారు. పోలీసుల తీరును ఆయన ఎండగట్టారు. దళిత మహిళలను ఇబ్బందులకు గురిచేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జగన్, కురుమయ్య మాధవులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆంజనేయులు, కానుగుల జంగయ్య, మల్లేష్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు ముస్తాబు

నవతెలంగాణ -కోడేరు

కోడేరు. బోనాల పండుగ సమీపిస్తున్న సందర్భంగా సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలు జేసీబీ సహాయంతో కంపచెట్లను తొలగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఉండేందుకు కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి చదును చేశారు. ఈ కార్యక్రమంలో పోడేండ్ల సురేష్, ఆదిరాజు, రామకృష్ణ, చామంతి రాజు, పుట్ట రాము పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు వ్యక్తి మృతి

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. సోమవారం ఉదయం 8 గంటలకు ఎత్తం గ్రామ సమీపంలో నల్లవెల్లి స్వామి అనే వ్యక్తి బోరు నడవడం లేదని ట్రాన్స్ఫార్మర్ దగ్గర లైన్ ప్రాబ్లం ఉందని ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేయడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు 11కే వి వైర్ కు చేయి తగిలి అక్కడికక్కడే మరణించాడు.

గెల్వలాంబ ఆలయ హుండీ లెక్కింపు

నవ తెలంగాణ - వంగూరు

వంగూరు మండల కేంద్రంలో ఉన్న గెల్వలాంబ ఆలయ ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ,టికెట్ల వేలం, కొబ్బరికాయల వేలం, వేశామని ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు. ఈ సంవత్సరం అమ్మవారి హుండీ ఆదాయం 90 వేల 600 రూపాయలు రాగా టికెట్ల వేలంలో అక్కి మురళీ గౌడ్ 1 లక్ష 25 వేలు, కొబ్బరికాయల వేలంలో సుంకరిశెట్టి బాలమ్మ 56 వేలకు,లడ్డు వేలంలో మురళీ గౌడ్ 8 వేలకు వేలంపాడామన్నారు. గెల్వలంబ మాత ఉత్సవాలు ఈనెల 24 నుండి 28 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ కమిటీ చైర్మన్ లు జువ్వ కృష్ణయ్య నరేందర్ గౌడ్ మేడిశెట్టి సురేష్, హరినాథ్ గణేష్ రావు కర్నాటి గెలవయ్య బాలయ్య శ్రీను యాదగిరి రవీంద్ర చారి ,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు,పాత్రికేయమిత్రులు,యువజనసంఘాలు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించండి : ఆర్డీఓ

నవతెలంగాణ-ఉప్పునుంతల

ధరణి సమస్యలతో పాటు రెవెన్యూ శాఖలో ఉన్న ప్రతి పెండింగ్ వర్కను పరిష్కరించాలని అచ్చంపేట ఆర్డీవో మాధవి అన్నారు. సోమవారం ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం పెండింగ్ రికార్డులను ఆమె తనిఖీ చేసి రెవెన్యూ శాఖలో ఉన్న ప్రతి పెండింగ్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందికి ఆమె సూచించారు.కార్యక్రమంలో తహశీల్దార్ సునీత,డిటి సరస్వతి,ఆర్ఐ సుజాత తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుని కి పాలాభిషేకం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం తపించి పోరాటం చేసి సుప్రీంకోర్టు తీర్పు తెచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు సోమవారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లే రామకృష్ణ , గ్రామ నాయకులు కడ్తాల అర్జున్ మాదిగ, కర్తల రాముడు మాదిగ, కడ్తల శివ మాదిగ, నలవాల కురుమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బోరింగ్‌కు మరమ్మతులు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల బోరింగ్ ను ఈ రోజు ఫ్లషింగ్ చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మరమ్మతు చేశారు.ఈ పనులను వార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు పారిశుద్ధ్యపరంగా తాగు నీరు,వీధి దీపాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ మున్సిపల్ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని,పట్టణ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.

డయేరియాను ఆపుదాం

నవతెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్

జిల్లా కలక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో వైద్యులు, పర్యవేక్షణా అదికారులకు డయేరియా (అతిసార) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ... డయేరియా (అతిసార).. ఈ పేరు వింటేనే ప్రజలు భయపడుతున్నారు.జూలై 1 నుంచి స్టాప్ డయేరియా పేరిట ఆగస్టు 31 వరకు 60 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టామని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు.

తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి

తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేందుకు తల్లిపాల వారోత్సవాల ను జూలై 1 నుండి 7 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : మంత్రి



నవతెలంగాణ- కొల్లాపూర్

కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు భోజనం అందించా లని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. పెంట్లవెల్లి కేజీబీవీలో కలుషిత ఆహారం విద్యార్థినిలకు అస్వస్థ ఘటనను మంత్రి జూపల్లి సీరియస్ గా తీసుకున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సోమ వారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బందికి అవగాహన సదస్సులో మంత్రి జూపల్లి పాల్గొని దిశానిర్దేశం చేశారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు, లేకపోతే సంబంధిత అధికారులు, బియ్యం, పప్పులు, ఇతర వంట సామాగ్రిని, కూరగాయాలు సరఫరా చేసే అధికారులు, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్ , విద్యా శాఖ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్య, వైద్యం కోసం 10 కోట్ల నిధులు కేటాయింపు

పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం నాడు విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయ బృందం మరియు జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ ఇతర అధికారులతో నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థినీల ఆహార భద్రత,విద్య విషయంలో మరొకసారి ఇలాంటివి జరగకూడదు అని ఉపాధ్యాయ బృందాన్ని మరియు అధికారులను మంత్రి జూపల్లి గారు హెచ్చరించారు.

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరింపిచాలి : కేవీపీఎస్



నవ తెలంగాణ -కందనూలు

బంగారం దొంగతనం చేసిందని నెపంతో దళిత మహిళా సునీత పై షాద్నగర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు రాత్రి సమయంలో పోలీస్ స్టేషనుకు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి నానారకాల చిత్రహి ంసలకు గురిచేసిన పోలీసులను తక్షణమే డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో బక్క కృష్ణ రాములు, చంద్రయ్య, చిన్నయ్య, చంద్రమౌళి, కృష్ణ, శివ పాల్గొన్నారు.

8న జీపీ సపాయి బందును విజయవంతం చేయాలి : సీఐటీయూ

పెద్దకొత్తపల్లి : 8వ తేదీన మండల కేంద్రంలో జరిగే పంచాయతీ ఉద్యోగ కార్మికుల ఒక్కరోజు సమ్మె సపాయి బందును నిర్వహించనున్నట్లు మండల సీఐటీయూ కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సీఐటీయూ పిలుప మేరకు ఈ ఒకరోజు సపాయి బంద్ ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగుల వలె జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అనేక ఆందోళన పోరాటాలు చలో హైదరా బాద్ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించ లేదన్నారు. ఈనెల 8 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక్కరోజు సమ్మె సపాయి బందు పేరుతో నిర్వహించాలని పిలుపు నిచ్చారు.పంచాయతీ ఉద్యోగులను పరిగణలోకి తీసుకోవాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వయనాడ్ వరద బాధితులను ఆదుకుందాం : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- కందనూలు

వయనాడ్ వరద బాధితులను ఆదుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ప్రకృతి విలయతాండవం చేసి ఎంతో మంది ప్రజలను బలిగొన్నదని ఇలాంటి సంఘటనలో మనం అందరం ప్రజల్ని ఆదుకో వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుంపల్లి అశోక్ నాయకులు సత్యనారాయణ మధు సురేష్ వెంకటేష్ పాల్గొన్నారు

బల్మూరు : కేరళ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా కొండ చర్యలు విరిగిపడి గ్రామాలకు గ్రామాలే నిర్వాసితులైన సంఘటనల దృష్ట్యా.. కేరళ ప్రజలకు తమ వంతు సహకారంగా ఆర్థికంగా విరాళాలు సేకరిస్తున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్నట్లు ప్రజలు అధికారులు స్వచ్ఛంద సంఘాల వారు ముందుకు రావాలని తెలిపారు. బాధితులకు బలుమూరు మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలు ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి విరాళాలురూ. 4500 సేకరించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అపనిందలు వేయడం సరైన ధోరణి కాదని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి లాల్ ,మమ్మద్ ,గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు ,మధు,మాసయ్య ఉన్నారు.



తెలకపల్లి : కేరళ రాష్ట్రంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణహాని ఆర్థికంగా నష్టపోయిన వరద బాధితులకు ఆర్థికంగా ఆదుకోవాలని నాగర్ కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల బృందం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ సీనియర్ నాయకులు విజయ్ గౌడు మండల సభ్యులు రామకృష్ణ కాశన్న హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని కుళ్లిన మృతదేహం లభ్యం..

నవతెలంగాణ వెల్దండ

మండల పరిధిలోని ఎంజి కాలనీ తండా గ్రామ పంచాయతీ శివారులో సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయసు గల ఒక మగ మనిషి మృతదేహము కుళ్లిపోయిన స్థితిలో గుర్తించ బడినట్లు సోమవారం వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు. మృతుడు గత పది రోజుల నుంచి పోతేపల్లి ఎంజి కాలనీ తండా పరిసర ప్రాంతాలలో తిరుగుతూ కనపడినట్లు తండావాసులు పేర్కొనట్లు ఎస్సై పేర్కొన్నారు.ఈ మృతదేహానికి సంబంధి ంచిన సమాచారం తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నంబర్‌కు తెలియ జేయలని ఎస్ఐ కోరారు. ఎస్ఐ 8712657756, సీఐ 8712657755 సంప్రదించాలని కోరారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
మంగళవారం | ఆగస్టు 06, 2024 | www.navatelangana.com

విరాళాల సేకరణ



నవ తెలంగాణ - మాగనూర్

కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ జిల్లాలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామ గ్రామాలే కనుమరుగయ్యాయి. ఇప్పటిదాక నాలుగు వందలమంది మృతి చెందారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడాలని సీపీఐ(ఎం) పార్టీ పిలుపులో బాగంగా సోమవారం మాగనూరు మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రూ. 7563లు సేకరించారు. ఇట్టి విరాళాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సీపీఐ(ఎం) జిల్లా కార్య వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయుల ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయ కులు వాకిటి వెంకటయ్య, ఆంజనేయులు, బ్యాగరి నర్సింలు, పుంజ నూరు బాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు నయం, కే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ - మాగనూర్

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన మాగనూరు మండలం నేరడగం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధిత, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వడ్డే వెంకటమ్మ భర్త ఆంజనేయులులది పేద కుటుంబం వడ్డే వెంకటమ్మ వికలాంగురాలు ఆమె ఇల్లు తాళం వేసుకొని మాగనూరు వికలాంగుల మీటింగ్‌కు వెళ్లారు. భర్త పొలం కూలి పనులకు వెళ్లారు. దాదాపు మధ్యాహ్నం 2గంటలకు ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. రూ. 150000ల నగదు కాలి బూడిదయ్యాయి. అదేవిధంగా 5 గ్రాముల బంగారు, దుస్తులు, బియ్యం , నిత్యవసర సరుకులు మొత్తం పోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బాధిత కుటుంబంను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

పెద్దచెరువు పరిశీలన



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ కేంద్రం లో పెద్ద చెరువును, సగం బండ లెఫ్ట్ కెనాల్ ను కాల్వను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంబంధిత అధికారులతో పాటు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ చెరువును నింపేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కట్ట సురేష్ గుప్తా, రాయికోడు ఆనంద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్‌ను కలిసిన డీలర్లు

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వచ్చిన తహసీల్దార్ కళ్యాణికి మండలంలోని చౌక ధార దుకాణం డీలర్లు కలిశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చౌకధర దుకాణాల డీలర్లు వెంకటేష్ , నర్సింలు, హనుమంతరావు, ఖాన్ , జయదేవ్ , నర్సింగ్, సుమన్ , తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ చట్టాన్ని అమలు చేయాలి

- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరలకై ఎమ్మెస్పీ చట్టం అలాగే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అఖిలభారత ప్రగతిశీల-రైతు సంఘం పోరాటం చేస్తుందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్గడ్ పల్లి గ్రామంలో ఏఐపీకేఎస్ రైతు సమావేశంలో సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలు నేడు అనేక సమస్యలతో సతమ తమవుతున్నారన్నారు. పంట ప్రారంభం నుంచి నాలుగు నెలలు కష్టపడి పంటలు పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునే అధికారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు పెరిగిపోతున్న తరుణంలో పెట్టుబడులు అధికమై వ్యవసాయం భారంగా మారుతున్నదని అన్నారు. విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు , నాసిరకం విత్తనాలు అమ్మి కంపెనీలు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రత్యక్ష, పరోక్ష జీఎస్టీ పన్నులు విధించి నాసిరకం పురుగుల అధిక ధరలకు మందులు అమ్మి కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయని, నియంత్రణ చర్యలు ఏవీ లేవని, ఎంత కష్టపడి పండించిన ఎం ఎస్ పీ ధరలు మాత్రం కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన పత్తి , వరి , కందులు తదితర పంటలకు ప్రకటించిన ధరలు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి సి ప్లస్ టు 50శాతం వ్యవసాయ ఉత్పత్తికి ఖర్చులకు కలిపి ధర నిర్ణయించుకునే అధికారం రైతులకు ఇవ్వాలన్నారు. ఎం ఎస్ పీ చట్టాన్ని పార్లమెంట్ లో తీసుకురావాలని డిమాండ్ చేశారు. పంట రుణాలు కొత్తగా మార్కెట్ కు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విధించిన నిర్ణయం చాలా తక్కువగా ఉన్నదన్నారు. ఒక ఎకరం వ్యవసాయ పెట్టుబడి పెరుగుతున్న పంట రుణం పెంచడం లేదని, బ్యాంకు పరపతి సౌకర్యం తగిన విధంగా రైతులు పెట్టుబడి తీసుకునే విధంగా ఉండాలన్నా అట్లాంటి పరిస్థితి రైతులకు లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం దోపిడీ, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడాలన్నారు. రైతు రుణ విముక్తికి, పంట నష్టపరిహారం కోసం జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఎంఎస్‌పీ చట్టం కోసం రైతులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపా ధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప నాయకులు రాము, నరసింహులు,రాజు రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కళ్యాణిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మణెమ్మ , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి , దుర్గం శ్రీనివాస్ , అజీమ్ , లింగం , జలాల్ , జగదీష్ గౌడ్ , జాఫర్, శేఖర్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా.. 'స్వచ్ఛదనం - పచ్చదనం'ను నిర్వహించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవ తెలంగాణ - ఊట్కూర్

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లో పంచ్ మజీద్ ముందు నుంచి స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలీని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా ప్రత్యేక అధికారి స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా ఐదు రోజుల పాటు చేపట్టే కార్యక్రమాలపై అందరికీ చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు పంచాయతీ కార్యదర్శులకు ,అధికారులకు ఇదివరకే శిక్షణ ఇచ్చినట్లు తెలి పారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్లలో చెత్తాచెదారం తీసుకుపోవాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన జరగాలని, ఎక్కడ ప్లాస్టిక్ వాడకుండా చూడాలన్నారు. అనంతరం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని తెలిపారు. రోడ్లపై చెత్త చెదారం లేకుండా, డ్రైనేజీలో మురుగు నిల్వ ఉండకుండా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో కుక్కకాటు, పాముకాటుకు మందులు అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా సాధించవచ్చు అన్నారు . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో ధనంజయ గౌడ్ తహసీల్దార్ కళ్యాణి, సూపరింటెండెంట్ కొండయ్య , వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపెద్దలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే..

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జెడ్పీ హైస్కూల్ బాలుర పాఠశాలను కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలో డిజి టల్ పాఠాలు బోధనను కలెక్టర్ ఎమ్మెల్యే పరిశీలించారు. పదవ తరగతిలో 58 మంది ఉన్నారని, వారు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తగు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు ఉపాధ్యాయులు చెప్పింది విద్యార్థులు శ్రద్ధగా వినాలని నారాయణ, శ్రీ చైతన్య కాలేజీలకు తగ్గకుండా చాలెంజిగా తీసుకొని వాటికన్నా ఎక్కువ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. అనంతరం ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాల బోధనపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో ధనంజయ గౌడ్ తహసిల్దార్ కళ్యాణి వివిధ శాఖల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఎల్కో టి నారాయణరెడ్డి దుర్గం శ్రీనివాస్ ,జలాల్ , మోహన్ రెడ్డి , చందాపురం రవికుమార్ , అజీమ్ , మల్లేపల్లి అశోక్, అర్పత్ , ష మీ తదితరులు పాల్గొన్నారు.



కోస్గి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ దనం - పచ్చ దనం కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నుంచి శివాజీ చౌక్ వరకు మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు మున్సిపల్ కార్మికులతో ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం -



పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించి పురపాలక సంఘం నందు చెట్లను విరివిగా పెంచాలని , పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఆగస్టు 6న తాగునీరు వర్షపు నీటి సంరక్షణ, 7న కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు, గుంతలను పోర్చుట, 8న ఆరోగ్యం, వీధి కుక్కల బెడద పై దృష్టి పెట్టడం, 9న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం, వన మహోత్సవం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నామని అన్నారు. ఈకార్యక్రమములో మునిసిపల్ ఛైర్మెన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, భాను నాయక్, ఇద్రిస్, నాయకులు తుడుం శ్రీనివాస్, నాగులపల్లి శ్రీనివాస్ కోడిగంటి హరి, బాల్రాజ్, మహిళ సంఘ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయం నుంచి ఇందిరాగాంధీ చౌరస్తా, పెట్రోల్ పంపు నుంచి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావని, స్పెషల్ ఆఫీసర్ నరేందర్ , పంచాయతీ సెక్రెటరీ శ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షులు బి వీరన్న, గొల్ల కృష్ణయ్య, మండల యూత్ అధ్యక్షులు కే అంజ నేయులు, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, జె మల్లయ్య, రాజేష్, మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం, కవిత ,శ్రీనివాస్,పెద్ద చింతకుంట, గ్రామంలో పంచాయతీ సెక్రెటరీలు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జనార్ధన్, అంజిరెడ్డి ,శ్రీనివాసులు, సత్యనారా యణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్వచ్ఛ ధనం- పచ్చదనం ర్యాలీ కార్యక్రమంలో పలు గ్రామాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఊట్కూర్ :ప్రజల ఆశీర్వాదంతో ఐదేళ్లపాటు నియోజకవర్గం లోని పట్టణాల గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందనిమక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. ఊట్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం ముగిసిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో ఆయన మాట్లాడు తూ వర్షాకాలంలో పూర్తిగా పడిపోయిన నిరుపేద ఇండ్లను అధికారులు పరిశీలించి నివేదిక తయారు తయారు చేయాలని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందన్నారు మక్తల్ నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి 164 కోట్ల రూపాయలు మంజూర య్యాయన్నారు సంగం బండకు దాదాపు రూ.188 కోట్ల 27 లక్షలు మంజూరయ్యాయన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో ధనంజయగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ సింగల్ విండో మాజీ అధ్యక్షులు నారా యణరెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, అర్పత్ , లింగం, జలాల్ , మల్లేపల్లి అశోక్ చంద్రపురం రవి కుమార్ , ఊట్కూర్ మాజీ ఉపసర్పంచ్ ఖాజా, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ మండలంలో..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వచ్చిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీలు మొదటి రోజు విద్యార్థులు గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయ బృందం పంచాయత్ కార్యదర్శి గ్రామ ప్రత్యేక అధికారులు అంగన్వాడీ టీచర్స్ , ఆయాలు , ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది , మహిళా సంఘం సభ్యులు తదితరులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఈగలు దోమల నివారణకు తగు చర్యలు ప్లాస్టిక్ వాడడం తగ్గించాలని, మొక్కలు నాటాలని , పరిశుభ్రత పాటించాలని , సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమంలో చిన్న పొర్ల గ్రామ ప్రత్యేక అధికారి గణేష్ రెడ్డి పగిడి మారి గ్రామ ప్రత్యేక అధికారి కొండయ్య కొత్తపల్లి గ్రామ ప్రత్యేక అధికారి సుధా తోపాటు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.







శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం : డీఎస్పీ

నవ తెలంగాణ - కోస్గి

ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. సోమవారం గుండు మాల్ మండల కేంద్రంతో పాటు, కోస్గి మండలంలోని సజకంపేట గ్రామంతో పాటు మున్సిపాలిటీ కేంద్ర ంలోని పలు వార్డులలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మే రకు.. రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టా మని అన్నారు. మండలంలో ఎలాంటి ఘర్ష ణలు, మత ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించ దానికి , శాంతి భద్రతలకు విఘాతం కలిగినపుడు త్వరితగతిన చేరుకొని శాంతి భద్రతలను అదుపులో తీసుకోవడానికి ముందస్తు ఏరియాపై అవగాహన నిమిత్తం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసి స్టెంట్ కమాండెంట్ వినోద్, సీఐ దాసు నాయక్, ఎస్సై బాల వెంకటరమణ, ఆర్ఏఎఫ్ ఇన్స్పెక్టర్లు రవీంద్రా రోషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిందితుల రిమాండ్..

కోస్గి ప్రయాణికుల అదమరపును ఆసరాగా చేసుకుని సెల్ఫోన్లను దొంగిలిస్తున్న ఇద్దరు దొంగలను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట డీఎస్పీ లింగయ్య పేర్కొన్నారు. సోమవారం సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ కర్నూలు జిల్లా డోన్ ప్రాంతానికి చెందిన ఎల్లప్ప, అరవిందు తమ ఆటోలో కోస్గి బస్టాండ్‌కు చేరుకున్నారన్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో వారి అదమరుపును ఆసరాగా చేసుకుని వారం రోజుల్లో రెండు సార్లు సెల్ ఫోన్ లను దొంగతనం చేసుకొని వెళ్లిపోయారని తెలిపారు. మండలంలోని సారంగ రావుపల్లి గ్రామానికి చెందిన కాత్రావత్ బుజ్జి భాయి ఫిర్యాదు మేరకు చేసి దర్యాప్తు చేపడుతున్న నేపథ్యంలో మరోమారు ఇరువురు దొంగతనం చేయడానికి ప్రయత్నిస్తుండగా అక్కడే కాచుకున్న క్రైమ్ సిబ్బంది వారిని పట్టుకున్నారన్నారు. పోలీసులు తమదైన శైలీలో విచారించగా మొత్తం పది సెల్ ఫోన్లు దొంగతనం చేయగా రెండు కోస్గి, ఒకటి షాద్నగర్, మిగతా ఏడు ఇతర ప్రాంతాలకు చెందినదిగా గుర్తించినట్లు తెలిపారు. వీరు షాద్నగర్, సైబరాబాద్, జడ్చర్ల, కొడంగల్, మహబూబ్నగర్ ప్రాంతాలలో సెల్ ఫోన్లు దొంగతనం చేస్తున్నారని గుర్తించామన్నారు. వీటి విలువ దాదాపు రెండు లక్షల 50 వేలు ఉంటుందని పేర్కొన్నారు. మిగతా ఏడు



సెల్ ఫోన్ బాధితులను గుర్తించి చట్ట ప్రకారం అందిస్తామన్నారు. ఇద్దరు దొంగలను రిమాండ్‌కు తరలించామని కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు సైతం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ దత్రు నాయక్, ఎస్ఐ వెంకటరమణ సిబ్బంది తదితరులు ఉన్నారు.







వరద బాధితులకు..
అండగా ఉందాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - గట్టు

కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యల వల్ల 300 మంది మరణించారని అక్కడి బాధితులకు ప్రజలు అండగా ఉందామని సీపీఐ(ఎం) జిల్లా జిల్లా కమిటీ సభ్యులు. నర్మద అన్నారు. కేరళ వరద బాధితుల అండగా సోమవారం స్థానిక మాచర్ల, బలిగెర గ్రామాలలో ప్రజల నుండి విరాళాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడులో భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో కొండ చర్యలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా పేద ప్రజలు మృతి చెంచారని వందలాది మంది గాయపడ్డారని అన్నారు. ప్రాణనష్టం తో పాటు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిందని నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రజా ప్రభుత్వం అనేక సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు, ఈ ఆపద సమయంలో కేరళ ప్రజలకు అండగ దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ, సహకారాలు అందిస్తున్నారని, మన వంతు వీలైనంత సహకారం అందించాలని కోరారు, వసుధైక కుటుంబ భావనతో ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి కష్టాలలో ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్నారు, మనం పంపే ప్రతి రూపాయి అక్కడి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు దేశంలోనే అన్ని రంగాలలో కేరళ ప్రభుత్వాన్ని అగ్రగామిగా నిలిపిన అక్కడి సర్కారుకు ఇటువంటి విపత్తు సమయంలో అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, మాచర్ల, బలిగెరగ్రామ ప్రజల నుంచి మొత్తం రూ.4650లు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని కేరళ ప్రభుత్వానికి పంపుతామన్నారు. కేరళ రాష్ట్ర వరద బాధితులకు అండగా ఆర్థిక సహాయం అందించిన మాచర్ల , బలిగెర గ్రామ ప్రజలకు సీపీఐ(ఎం) పార్టీ గట్టు మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) నాయకులు. నర్సిములు , కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు

రేపు జాతీయ చేనేత దినోత్సవం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని అన్ని చేనేత/ ఉన్ని/సిల్క్/ సహకార సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్స్ అందరూ ఈ నెల 7వ తేదీ జరుగబోయే "జాతీయ చేనేత దినోత్సవం" కార్యక్రమంలో పాల్గొనాలని చేనేత, జౌళి శాఖ అధికారి పీ. గోవిందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుంచి ఉదయం 10 గంటలకు నిర్వహించు ర్యాలీని కలెక్టర్ , శాసన సభ్యులు జెండా ఊపీ ప్రారంభిచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులందరు చేనేత వస్త్రములను ధరించి ర్యాలీలో పాల్గొనాలని కోరారు. చేనేత వస్త్రముల వాడకము, చేనేత కళలను ప్రోత్సహించడం, వారసత్వ సంపదను కాపాడటం గురించి ప్రజలందరికి తెలపనున్నట్లు ఆయన చెప్పారు. చేనేత వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులకు, చేనేత రంగంలో ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన చేనేత కార్మికులకు సన్మానం చేయనున్నట్లు , వ్యాసరచన, ఉపన్యాసం, దుస్తుల పోటీల్లో గెలుపొందిన స్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినులకు ఫ్యాషన్ ను షో ఐ డి ఓ సి నందు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి అదే రోజు బహుమతులను ప్రముఖుల చేతి మీద అందజేయున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదిన జరగబోయే 'జాతీయ చేనేత దినోత్సవం'లో కార్మికులందరూ పాల్గొని విజయవంత చేయాలని కోరారు.

బాధితులకు న్యాయం చేయండి
- అదనపు ఎస్పీ గుణశేఖర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాదితుల నుంచి 12 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలని అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు సంబంధించి 08, గొడవలకు సంబంధించి 02, మిస్సింగ్ కేసుకు సంబందించి 01, పంటను నాశనం చేయటం గురించి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి
- అంగన్‌వాడీ టీచర్లు



మల్దకల్ : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అంగన్వాడీ టీచర్లు సూచించారు. సోమవారం మండలంలోని సద్దలోనిపల్లి గ్రామ అంగన్వాడీ సెంటర్లలో తల్లులకు గర్భిణులు, బాలింతలకు, కిశోర బాలికలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అన్నారు. ఈ ముర్రు పాల వల్ల పిల్లలకు శ్రేష్టమైన, ఆరోగ్య కరమైన స్థాయిలో ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,1వ సెంటర్ వెంకటేశ్వరమ్మ, 2వ సెంటర్ సువర్ణమ్మ, ఏఎన్ఎం గౌసియా, ఆయాలు ఈడిగి పద్మమ్మ మల్లక్క గారి మల్లమ్మ, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ ఇన్‌చార్జీ ఎంపీడీవోగా ఆంజనేయ రెడ్డి

మల్దకల్ : ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా ఆంజనేయ రెడ్డి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇటిక్యాల ఎంపీవోగా పని చేస్తూ మల్దకల్ మండల ఎంపీడీవో అదనపు బాధ్యతలను తీసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి వడ్డేపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు.

నేడు దళిత మృతవీరుల సంస్మరణ సభ

నవ తెలంగాణ - ఇటిక్యాల

కుల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 17 కారంచేడు మారణ హోమం నుంచి ఆగస్టు 6 చుండూరు సంఘటన దాకా దళిత ఆత్మగౌరవ పోరులో నెత్తురు గాయాలతో నేలకొరిగిన దళిత మృతవీరులను స్మరించుకుంటూ దళిత ఆత్మగౌరవ సభ మంగళవారం 2024 న హరిత హోటల్ గద్వాల నందు దళిత మృతవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు కేఎన్‌పీఎస్ నాయకులు తెలిపారు. ఈ సభలో ముఖ్యవక్తలుగా కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జయరాజు, హైకోర్టు న్యాయవాది బత్తుల కార్తీక్ నవయాన్ , దక్షిణ భారత రాష్ట్రాల సమత సైనిక్ దళ్ అధ్యక్షులు రేంజర్ల రాజేష్, కేఎన్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూరం అభినవ్ , ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ హనుమంతు గారు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సభలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థులు ప్రజా సంఘాల నాయకులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

రెండు పడక గదుల ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ పిలుపునిస్తూ సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డులలో సర్వే నిర్వహించామన్నారు లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం బాధ్యతరాహిత్యానికి వ్యతిరేకంగా ఈ నెల 7న (బుధవారం) ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు సర్వే సందర్భంగా లబ్ధిదారులను కలిసి వారు పడుతున్న ఇబ్బందులను వారి బాధలను ప్రత్యక్షంగా చూశామని ,అర్హులమైనప్పటికీ తమకు ఎందుకు రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేయడం లేదో అర్థం కావడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఐక్యంగా ఉండి పోరాడితేనే రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేస్తారని , ఆదిశగా పట్టణంలోని లబ్ధిదారులు అందరూ ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణంలోని అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పెండింగ్ పనులను పూర్తి చేయండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అంగన్వాడీ భవనాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అంగన్వాడీ భవనాల్లో పనుల పురోగతి పై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండల్లాలో ఎంపిక చేసిన అంగన్వాడి భవనాలకు కలరింగ్ తో పాటు ఆకర్షణీయమైన పెయింటింగ్ పనులను త్వరితగతన పూర్తి చేసి అందంగా తీర్చిదిద్దాలనన్నారు. మండలాల వారీగా అంగన్వాడీ భవనాలలో పనులు ఎన్ని పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని పెం డింగ్‌లో ఉన్నా యని వివరాలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడీ సెంటర్‌లో తాగు నీటితో పాటు మరు గుదొడ్డి పనులను పూర్తి చేయాలనీ ఇంజినీరింగ్ అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక మంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, ఇరిగేషన్ ఈ.ఈ.శ్రీధర్, పంచాయతీ రాజ్ ఈఈ విజయ్‌కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి ..

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం (28) దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు , ఆర్.డీ.ఓ. రామ్‌చందర్, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం జయప్రదం చేయండి..

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి ఐదు రోజుల పాటు చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి చేపట్టిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని పురాతన బావిని సందర్శించి పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆకర్షణీయమైన మొక్కలను నాటాలన్నారు. పరిసర గోడలకు కలరింగ్ చేయించి అందమైన పెయిం టింగ్ లు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ ప్రకృతి వనంలో అధికారులతో కలిసి మొక్క లను నాటారు. నాటిన మొక్కలన్నింటిని సంరక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ దశరథ్, చేనేత మరియు జౌళి శాఖ అధికారి గోవిందయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







రుణమాఫీ చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మేము తెలంగాణ రైతులమే తమకు రుణమాఫీ చేయాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలోని మార మునగాల, పల్లెపాడు, చండూరు, ఇటిక్యాలపాడు, జల్లాపురం, పుల్లూరు, బోరవెల్లి, జింకలపల్లి, అలంపూర్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలోని గ్రామాల రైతులు కొంతమంది చాలాకాలంగా కర్నూల్లో నివాసం ఉంటూ అక్కడ ఉన్న బ్యాంకులలో లోన్లు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెగ్యులర్గా రైతు బంధు వేయడం, రుణమాఫీ చేయడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి అక్కడ వాళ్లకు మాఫీ చేయకుండా ఆ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. తక్షణమే రుణమాఫీ చేయాలని దాదాపు పెద్ద ఎత్తున కలెక్టరేట్లో నిరసన చేపట్టి కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. రుణమాఫీ చేయని పక్షంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రైతు రుణమాఫీ విషయంలో కర్నూల్ లో ఉన్నటువంటి అలంపూర్ నియోజకవర్గ గ్రామాల తెలంగాణ రైతులకు రుణమాఫీ చేయాలని, రుణమాఫీ ఎక్కడ తీసుకున్న మాఫీ చేస్తా అన్న ముఖ్యమంత్రి తమకు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పక్క రాష్ట్రంలో రుణాల తీసుకున్న రైతుల రుణాలు మాఫీ చేయమని ఎక్కడ చెప్ప లేదన్నారు. మేము కూడా తెలంగాణ రైతులమే మాకు న్యాయం చేయాలన్నారు. రుణమాఫీ జరగనిచో ఆత్మహత్యయే శరణ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు, కురువపల్లయ్య, పల్లెపాడు శంకర్ రెడ్డి, రైతులు బీచుపల్లి, రాముడు, నాగేంద్రం, కృష్ణయ్య నాయుడు, సూర్యాగౌడ్, సత్యరెడ్డి, శ్రీరాములు, గోపాల్ రెడ్డి,శేషన్న, కురువ చిన్న కృష్ణయ్య, డిష్ బీసన్న, ఆంజనేయులు, నర్సింములు , వెంకటస్వామి, అంగడి బసవరాజు, కామేష్, తిరుమలేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జిల్లా సమాచార పుస్తకావిష్కరణ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమాచార పుస్తకాన్ని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న పథకాలకు సంబంధించిన గణాంక డేటాను శాస్త్రీయంగా, పద్ధతిగా సమీకరించి, వార్షిక పురోగతిని ప్రతిబింబిస్తూ అందించడం జరిగిందని తెలిపారు. ఈ పుస్తకం జిల్లా అధికారులు, పరిశోధన విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు , ఆర్. డి.ఓ రామ్ చందర్, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ సీపీవో లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు , డీపీవో వెంకట్ రెడ్డి , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, చేనేత మరియు జౌళి శాఖ ఏ.డీ గోవిందయ్యా, జిల్లా క్రీడా అధికారి బీ.ఎస్. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 36 గేట్లు ఎత్తివేత



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో సోమవారం అధికారుల సమాచారం మేరకు ప్రాంతం నుంచి వరద నీరు వస్తుంది. ఈ సందర్భంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులు 36 గేట్లు వ్యక్తి శ్రీశైలం జలాశయంలోనికి రెండు లక్షల 47 వేల 24 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు అదే తరుణంలో జూరాల ప్రాజెక్టులోని 318.90 నీటిమట్టం ఉండగా జూరాలలో జలుబుద్ధి కేంద్రం ద్వారా 5 యూనిట్ నుండి 22వేల 710 క్యూసెక్కుల నీరును దిగకు వదులుతున్నారు . ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులోని నెట్టెంపాడుకు 750 బీమా వన్ 650 బీమా టు 750 కోయిల సాగర్ 315 లెఫ్ట్ కెనాల్ 828 రైట్ కెనాల్కు 704 ప్యానల్ కాలువకు 850 జూరాల ప్రాజెక్టు నుండి మొత్తం మీద దిగువ ప్రాంతానికి రెండు లక్షల 74 వేల సున్నా 071 దిగివకు వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఎంపీడీవో

నవతెలంగాణ - గట్టు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ చెన్నయ్య సూచించారు. సోమవారం ముచ్చంపల్లి తుమ్మలపల్లి మిట్టదొడ్డి గ్రామాలలో ముందుగా విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనం అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే ఎంపీడీవో గ్రామాలలో పర్యటించి ఎక్కడెక్కడ డ్రైనేజీ నీళ్లు ,ముళ్లకంపలు, చెత్తాచెదారని ఎక్కడైతే వాటి ఉన్నవో గుర్తించి వాటిని మంగళవారం నుంచి పనులను మొదలు పెట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనకు ప్రజలకు ఎటువంటి రోగాలు రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి శంకరయ్య పంచాయతీ కార్యదర్శి మ ల్లేశ్వరి , తుమ్మలపల్లి , మాజీ సర్పంచ్ చిన్న రాయుడు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఇటిక్యాల

పూటన్ దొడ్డి గ్రామపంచాయతీలో స్వచ్ఛ దనం - పచ్చదనం లో చేయవలసిన కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శి వెంకట్ రాముడు సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో ఉండే అన్ని శాఖలను సమన్వయపరిచి, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు, యూత్ మెంబర్లకు ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

నవతెలంగాణ - మల్దకల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆశా వర్కర్ జయమ్మ సూచించారు. సోమవారం మండలంలోని సద్దాలోనిపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గుంతలు, కుళాయి నీటి నిల్వలు వర్షపు నీటి నిల్వలు తాగి పారేసిన కొబ్బరి బొండాలులో నీరు ఉండడం, బుడదలో పందులు, కుక్కలు పొర్లాడిన నీటి నిల్వలు ఉండడంతో డెంగు, మలేరియా, చికెన్ వ్యాధి,మలేరియా, తదితర వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు.







ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ధరూరు

కేటీదొడ్డి పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయన్ని గద్వాల డీఎస్పీ సత్యనారాయణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . కార్యనిర్వహణాధికారి అలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో అర్చన చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర ను డీఎస్పీకి వివరించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం చిత్ర పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.